రాజ్‌మోహన్ గాంధీ

# రాజాజీ జీవిత కథ

తెలుగు సేత

టంకశాల అశోక్

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| | ఉపోద్ఘాతం | *xi* |
| 1. | మంగ<br>*1878–1915* | 1 |
| 2. | ఆశ<br>*1945–19* | 29 |
| 3. | పోరాటం<br>*1919–21* | 51 |
| 4. | కారాగారం<br>*1921–22* | 75 |
| 5. | హీరో<br>*1922–25* | 89 |
| 6. | ఆశ్రయం<br>*1925–29* | 119 |
| 7. | వేదారణ్యం<br>*1929–31* | 139 |
| 8. | కళంకం<br>*1931–33* | 156 |
| 9. | మార్పు<br>*1933–35* | 175 |
| 10. | ‘జారుపాటు’<br>*1935–37* | 195 |
| 11. | ప్రధానమంత్రి<br>*1937–39* | 209 |

12. హిట్లర్ 239
*1939*

13. తలపోతలు 257
*1939–41*

14. తిరుగుబాటు 271
*1941–44*

15. 'చెదలు పట్టాయి' 295
*1944–46*

16. స్వాతంత్ర్యం! 307
*1946–47*

17. కలకత్తా 328
*1947–48*

18. ప్రాసాదం 349
*1948–50*

19. 'అగ్గిపుల్ల' 373
*1950–51*

20. 'పతనం' 394
*1951–54*

21. తోడేళ్లు 422
*1954–58*

22. స్వతంత్ర 440
*1958–62*

23. కెన్నెడీ 465
*1961–63*

24. ప్రతిఘటన 475
*1962–69*

25. వెలుగు రవ్వ 513
*1969–72*

అధో జ్ఞాపికలు 537

# 1
# మంగ
## 1878–1915

చక్రవర్తి రాజగోపాలాచారి జన్మించిన సంవత్సరం 1878. అప్పటి పరిస్థితులను గమనించినవారికి, భారతదేశంలో బ్రిటిష్ పరిపాలన ఇక శాశ్వతంగా ఉండి పోతుందేమోనన్న అభిప్రాయం కలుగుతుండేది. బ్రిటిష్ మహారాణి విక్టోరియాకు అంతకు రెండేళ్ళ క్రితమే 1876లో, భారతదేశ సామ్రాజ్ఞి అనే బిరుదు ప్రధానం చేసారు. ఆ సమయంలో ఆమె ఢిల్లీలో జరిగిన ఒక సభాకార్యక్రమానికి ఒక సందేశాన్ని పంపుతూ, "మా కుటుంబంపట్ల, మా సామ్రాజ్యంపట్ల భారతీయుల విధేయత మమ్ములను కదలించివేసింది. మాకు, మా పాలితులకు మధ్య ఈ అనుబంధం మరింత ప్రగాఢం కాగలదని భావిస్తున్నాను" అంటూ పేర్కొంది.[1]

వలసపాలన కాలంలో బ్రిటన్ నుంచి ఇండియాకు వచ్చిన అధికారులలో మంచివారున్నారు, కొందరు దురాశాపరులు కూడా ఉన్నారు. ఆ విధంగా వచ్చిన వారిలో సర్ థామస్ మన్రోను ఉత్తములలో ఒకడుగా చెప్పాలి. ఆయన 1780లో తన 19వ ఏట నావికునిగా వచ్చాడు. 1827లో 66వ ఏట మద్రాస్ గవర్నర్‌గా పనిచేస్తూ చనిపోయాడు. వలసపాలనలో మగ్గుతుండిన భారతజాతి మనోవేదనలేమిటో గ్రహించిన వ్యక్తి ఆయన. ఆ విషయమై ఒకసారి రాస్తూ, "బ్రిటిష్ పాలనలో గల ప్రాంతాల ప్రజలు తమ కష్టంతో వచ్చిన ఫలితాన్ని ప్రశాంతంగా అనుభవిస్తే అనుభవించవచ్చు గాక... కాని తమ దేశపు పౌరపరిపాలనలోగాని, సైనికవ్యవస్థలోగాని ఎప్పటికైనా సరే భాగస్వాములం కాగలమనే ఆశలు వారికి లేవు"[2] అని పేర్కొన్నాడు.

అటువంటి ఆలోచనలుగల మన్రో, తాను గవర్నర్‌గా ఉన్న మద్రాస్ ప్రెసిడెన్సీలో ఒకానొక రెవెన్యూ పాలనవ్యవస్థను నెలకొల్పాడు. దాని ప్రకారం అప్పటి దక్షిణ భారతదేశపు గ్రామాలలో ఒక మునసబు, లేదా గ్రామాధికారి ఉండేవాడు. ఆ మునసబు

భూమి శిస్తువసూలు చేయటం, జిల్లా అధికారులకు రిపోర్టులు పంపటం, ప్రభుత్వ ఉత్తర్వులను ప్రజలకు తెలియజేసి వివరించటం, వారికి వినతిపత్రాలు రాసిపెట్టటం, చిన్నచిన్న తగాదాలు పరిష్కరించటం వంటివి చేసేవాడు. రాజగోపాలాచారి తండ్రి చక్రవర్తి వేంకటార్య, సేలం జిల్లాలోని వాయవ్యప్రాంతంలోగల తోరపల్లి అనే గ్రామం మునసబు.

వేంకటార్య తమిళబ్రాహ్మణుడు. వారిది అయ్యంగార్ శాఖ. లేదా శ్రీవైష్ణవులు అనవచ్చు. చురుకైన ఆలోచనాశక్తి గల దక్షిణాదిబ్రాహ్మణుల సంఖ్య జనాభాలో మూడు శాతానికి మించి ఉండేది కాదు. పరిస్థితి ఇప్పటికీ అంతే. వేంకటార్య పూర్వీకులలో ఒకరైన నల్లాన్ చక్రవర్తి గురించి అపుడు కథలుగా చెప్పుకుంటుండేవారు. నల్లాన్ అనే మాటకు అర్థం మంచివాడని. ఆయన ఎప్పుడు జీవించాడో ఎవరికీ తెలియదు. ఆయన నిమ్నకులానికి చెందిన ఒక దేశదిమ్మరికి తమ బ్రాహ్మణకుల సంప్రదాయాలను ధిక్కరించి అంత్యక్రియలు చేసాడట. వేంకటార్య తాతముత్తాతలు కొంతకాలం పాటు తిరుపతి దేవస్థానప్రాంతంలో నివసించారట. అక్కడి నుంచి వారు మైసూరు రాజ్యంలోని బాలాఘాట్ ప్రాంతంలో గల పన్నపల్లి గ్రామానికి తరలిపోయారు.

బాలాఘాట్ ప్రాంతం అంతా పీఠభూమి. సముద్రమట్టానికి సుమారు 3,000 అడుగుల ఎత్తున ఉంటుంది. తరచు వర్షాలుండేవి కావు. జనసంఖ్య తక్కువ. తమిళం, కన్నడం, తెలుగు, హిందూస్థానీ, మరాఠీ వంటి వేర్వేరు భాషల వారు అక్కడ జీవించేవారు. ఆ పరిసరాలలోని పలుప్రాంతాలను బ్రిటిష్‌వారు 1792లో జయించారు గాని, బాలాఘాట్ వారికి లొంగలేదు. అయితే ఏడేళ్ళ తర్వాత, టిప్పు సుల్తాన్ మరణంతో బాలాఘాట్ యూరోపియన్ల వశమైంది. దానిని బ్రిటిష్ పాలకులు మద్రాస్ ప్రెసిడెన్సీలోని సేలం జిల్లాలో కలిపివేసి, హోసూర్ తాలూకా అని పేరు పెట్టారు.

రాజగోపాలాచారి తండ్రి వేంకటార్యకు తండ్రి అయిన నరసింహాచార్, 1840 ప్రాంతంలో పన్నపల్లి నుంచి 14 మైళ్ల దూరానగల తోరపల్లికి వెళ్లి స్థిరపడ్డాడు. ఆ రెండు గ్రామాలు కూడా హోసూర్ తాలూకాలోనివే. తోరపల్లికి చెందిన రంగమ్మ అనే బాలికను నరసింహాచార్ పెళ్లాడాడు. రంగమ్మ తండ్రి శ్రీనివాసకు కుమారులు లేరు. దానితో ఆయన తన ఇంటిని కుమార్తెకు రాసిచ్చాడు. రంగమ్మ, నరసింహాచార్‌లకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు కలిగారు. కుమారులలో వేంకటార్య పెద్దవాడు.

తోరపల్లి మునసబు అయేనాటికి వేంకటార్య వయసు 20 ఏళ్లు దాటింది. అపుడు ఆ గ్రామంలో సుమారు 80 గడపలుండేవి. జనాభా 400 వరకు ఉండేవారు. అక్కడివి ఎర్రనేలలు. వాటిలో వరి, రాగి పండేవి. కొబ్బరి, మామిడి తోటలు వేసేవారు.